
క్లుప్తంగా

ముగిసిన ప్రతిష్ఠోత్సవాలు


గోపురం పైభాగంలో కలశ ప్రతిష్ఠ గావిస్తున్న దృశ్యం

రుద్రవరం: మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో గంగమ్మ అమ్మవారు, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు శుక్రవారం ముగిశాయి. గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టిన వేడుకల్లో వేద పండితులు వివిధ రకాల పూజలు, హోమాలు గావించి ఆలయ, శిఖర కలశ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ వంటి కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా జరిపించారు. స్థానికులతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి వేడుకల్లో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

రంజాన్ మాసంలోనే అల్లా ఖురాన్‌ను సృష్టించారు


జామియా మస్జీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

చాగలమర్రి: ఖురాన్‌ను అల్లాతాలా పవిత్ర రంజాన్ నెలలో షబే-లైలతుల్-ఖదర్ రోజున మక్కా నగరంలో సృష్టించారని స్థానిక జామీయా మస్జీద్ ఇమాం హాఫీజ్ సులేమాన్ తెలిపారు. రంజాన్ పవిత్ర మాసంలో రెండవ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖుద్బా ద్వారా శుక్రవారం, రంజాన్ మాస ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ మాసంలో ముస్లింలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

వైద్య శిబిరానికి స్పందన


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

రుద్రవరం: మండలంలోని నర్సాపురంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండో విడత ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విషయం తెలుసుకున్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో వైద్యులు ప్రశాంత్, జయలక్ష్మి 506 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. వైద్య శిబిరాన్ని డీఎం అండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, ఎంపీడీఓ రామచంద్ర పరిశీలించారు. వైద్య సేవలు,అందిస్తున్న మందుల గురించి అడిగి తెలుసుకున్నారు.

వైద్యాధికారిగా జ్యోతి



రుద్రవరం: స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారిగా జ్యోతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో అక్కడ విధులు నిర్వహించిన నవీన్‌కుమార్‌ను ఉన్నతాధికారులు కోవెలకుంట్ల పీహెచ్‌సీకి బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఆళ్లగడ్డలో ఉన్న జ్యోతిని ఇక్కడికి బదిలీ చేశారు.

భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

నంద్యాల(న్యూటౌన్): యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సతీష్, శివ, సూర్య, విజయ్, చంద్ర పాల్గొన్నారు.

కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు

నంద్యాల(వ్యవసాయం): స్థానిక గాంధీచౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థానంలో శుక్రవారం సందర్భంగా శ్రీకాళికాంబదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం అనంతరం వివిధ రకాల పూజలు చేపట్టి ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమం అనంతరం పుష్పాభిషేకం జరిపించి మహామంగళ హారతులు ఇచ్చారు. తదనంతరం రాహుః కాల పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించి ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణలు చేపట్టారు. చివరగా నవవిధ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

వాహనాలపై స్టిక్కర్లు తొలగించాలి


టీడీపీ స్టిక్కర్‌ను చూపుతున్న అధికారి

నంద్యాల(న్యూటౌన్): వాహనాలపై వివిధ రాజకీయ పార్టీ నాయకుల స్టిక్కర్లు ఉంటే వెంటనే తొలగించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని నంద్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శివారెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లాలోని ఆటోలపై ప్రచార స్టిక్కర్లను స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తొలగించారు.

బోడెమ్మనూరులో అభివృద్ధి జోరు

- రూ.1.20 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటు
- రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.21.80లక్షలతో ఆర్బీకే నిర్మాణం
- రూ.42 లక్షలతో జెడ్పీ ఉన్నత పాఠశాలలో వసతుల కల్పన
- పథకాల ద్వారా రూ.5,34,35,452 లబ్ధి పొందిన గ్రామస్తులు
- సంతోషం వ్యక్తం చేస్తున్న స్థానికులు

అది జిల్లాలోని మారుమూల గ్రామం.. జనాభా 2,088 మంది, ఓటర్లు 1,528 మంది మాత్రమే.. అయినా లక్షలాది రూపాయలు వెచ్చించి గ్రామ సచివాలయం, ఆర్బీకే, హెల్త్ క్లినిక్, విశాలమైన అంతర్గత రోడ్లు, మురుగు సమస్య లేకుండా డ్రైనేజీలు ఏర్పాటు చేసి పల్లెకు కొత్త రూపు తీసుకొచ్చింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం. ఉయ్యాలవాడ మండలం బోడెమ్మనూరులో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


బోడెమ్మనూరులో గ్రామ సచివాలయం



రైతు భరోసా కేంద్రం


వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్ సెంటర్


గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు

ఉయ్యాలవాడ : టీడీపీ హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాలు.. ఐదేళ్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయి. నాడు కనీస సౌకర్యాలు లేక గుంతలు పడిన రోడ్లు, ఇళ్ల మధ్యనే మురుగు, దుర్వాసన, నిత్యం పనుల నిమిత్తం మండల, నియోజకవర్గ కేంద్రాలకు తిరగాల్సిన దుస్థితి. అయినా గత పాలకులు కరుణించలేదు. ఎట్టకేలకు ప్రజా ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టడంతో గ్రామాల్లో కనీస వసతుల కల్పన, సంక్షేమ పథకాల వర్తింపు, వివిధ అభివృద్ధి పనులు చేపట్టింది. దీంతో పల్లెలు ప్రగతి పథంలో దూసుకెళ్తున్నాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పల్లె సీమల రూపురేఖలు మారిపోయాయి. మండలంలోని బోడెమ్మనూరు గ్రామంలో జనాభా 2,088. ఓటర్లు 1528 మంది వున్నారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి చొరవతో గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించారు. నిర్మాణ పనులన్నీ పూర్తి కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు..

- రూ. 40 లక్షలతో గ్రామ సచివాలయం ఏర్పాటు
- రూ. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం
- రూ. 17.50 లక్షలతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్
- రూ. 42 లక్షలతో నాడు నేడు కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులు
- రూ. 1.20 కోట్లతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం
- డీబీటీ కింద సంక్షేమ పథకాల ద్వారా గ్రామస్తులకు రూ 5,34,35,452 ప్రభుత్వం బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది.

ప్రభుత్వ భవనాలు కళకళలాడుతున్నాయి



ఒకప్పుడు ఏ పని కావాలన్నా మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుణ్యమా అంటూ గ్రామంలోనే గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్‌క్లినిక్‌తో ప్రభుత్వ భవనాలు కళకళలాడుతున్నాయి. సచివాలయ వ్యవస్థ ద్వారా 542 రకాల సేవలు గ్రామంలోనే అందుతుండటంతో మండల కేంద్రానికి వెళ్లడం పూర్తిగా తగ్గిపోయింది. –కర్నాటి రామకృష్ణారెడ్డి, బోడెమ్మనూరు

విత్తనాలు, ఎరువుల కష్టాలు తొలిగాయి



గ్రామంలోనే రైతు భరోసా కేంద్రం ఏర్పాటు చేయడంతో విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేస్తున్నాం. గతంలో వీటిని పొందేందుకు రైతులు ఎన్నో అవస్థలు పడ్డారు. గ్రామ ఆర్బీకేలో వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ పంటల సాగు, తెగుళ్ల నివారణలో సూచనలు, సలహాలు ఇస్తుండటంతో అన్నదాతలు మెరుగైన దిగుబడులు సాధిస్తున్నారు.
– పోచా వెంకటరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్, బోడెమ్మనూరు

రహదారుల సమస్య తీరింది



గతంలో గ్రామంలో అంతర్గత రహదారులు లేక చాలా ఇబ్బందులు పడ్డాం. వర్షాకాలం బయటకు వెళ్లాలంటే ఇబ్బందిగా వుండేది. ఈ ప్రభుత్వం మా గ్రామంలో ప్రతి వీధిలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించింది. గ్రామస్తులకు ఫిల్టర్ వాటర్ సౌకర్యం కల్పించారు. అన్ని వసతులు కల్పించడంతో సమస్యలు తొలగాయి. – చెన్నయ్య, బోడెమ్మనూరు

ఊర్లోనే వైద్య సేవలు



గ్రామంలోనే ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ సేవలు, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి. గతంలో చిన్న జబ్బుచేసినా జమ్ములమడుగు, నంద్యాల, ఆళ్లగడ్డ పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవలసి వచ్చేది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఊర్లోనే వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ నూతనంగా నిర్మించారు. ఈ సెంటర్ ద్వారా రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయి.
– గొల్ల జగదీశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు, బోడెమ్మనూరు

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

గోస్పాడు: క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని గోస్పాడు వైద్యాధికారి డాక్టర్ గోపాల్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్మూలన చర్యలు-అవగాహన అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యాధి గ్రస్తులు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే తుంపర్లు గాలిలో కలిసి ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

ఉయ్యాలవాడ : నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ఎంపీడీఓ రఘురాం సూచించారు. ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలన్నారు. ఇంకుడు గుంతలు, చెరువులు, కుంటలు, బావుల్లో పూడికతీత ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. గతేడాది వర్షాభావ పరిస్థితుల వల్ల మనకున్న రిజర్వాయర్లలో నీటి నిల్వలు సమృద్ధిగా లేవు. ఈ వేసవిలో నీటి వాడకంపై ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఏపీఓ రవిప్రకాష్ ఉయ్యాలవాడలో ఉపాధి పనుల వద్దకు వెళ్లి నీటి నిల్వల సంరక్షించుకోవడం ఎలా అనే అంశంపై అవగాహన కల్పించారు.

వారికి విధులు కేటాయించొద్దు

గోస్పాడు : జిల్లాలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకన విధుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మినహాయింపు ఇవ్వాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయరావు కోరారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తీవ్ర అనారోగ్య కారణాల వల్ల కొందరు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి, 60 సంవత్సరాలు పైబడిన వారికి, రంజాన్ ఉపవాస దీక్షలో ఉన్న వారికి, బాలింతలు, గర్భిణులకు మూల్యాంకన విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు రాజశేఖరరెడ్డి, శ్రీనివాసులు, సురేష్ శర్మ, సుబ్బరాయుడు నాయక్ ఉన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

- రాజకీయ సమావేశాలకు అనుమతి తప్పనిసరి
- రాజకీయ పార్టీల నాయకులతో రిటర్నింగ్ అధికారి మల్లికార్జునరెడ్డి


మాట్లాడుతున్న ఆర్‌ఓ మల్లికార్జున రెడ్డి

ఆళ్లగడ్డ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి మల్లికార్జున రెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీసు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ఎన్నికల కోడ్ అమలుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరగాలని, ప్రతి అంశంపై ఎన్నికల నిబంధనలకు లోబడే నడుచుకోవాలని చెప్పారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ఇంటింటి ప్రచారం, మైక్, వాహనాలు, ప్రచార రథాలు, వీడియో వ్యాన్‌లు ఇలా ప్రతి కార్యక్రమానికి అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు పంపిణీ చేసే కరపత్రాలపై ప్రచురణకర్త, ప్రింటింగ్ ప్రెస్ పేర్లు ఉండాలన్నారు. తమ పరిధిలో లేని అంశాలకు సంబంధించి జిల్లా లేదా రాష్ట్ర ఎన్నికల అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు.

వ్యక్తిగత విమర్శలు చేయొద్దు..

రాజకీయ పార్టీలు తమ ప్రచారంలో భాగంగా చేసే ఆరోపణలు, విమర్శలు కేవలం తమ విధి విధానలకు లోబడి ఉండాలని, వ్యక్తిగత విమర్శలు చేస్తే చర్యలు తప్పవన్నారు. స్టార్ క్యాంపెయినర్ వచ్చి ప్రచారం చేసినప్పుడు వారితో స్థానిక అభ్యర్థి వేదిక పంచుకుంటే అందుకు సంబంధించి ఖర్చు మొత్తాన్ని అభ్యర్థి ఖాతాలో జమ చేస్తామన్నారు. నగదు రూపంలో ఆధారాలు లేకుండా రూ.20 వేలకు మించి పంపిణీ చేయరాదన్నారు. కులాలు, మతాల ఆధారంగా, ఆలయాల్లో రాజకీయ సమావేశాలు నిర్వహించరాదు. డీఎస్పీ షర్ఫుద్దీన్, ఆరు మండాలల అసిస్టెంట్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

కోడ్ అమలుపై సమీక్ష


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసీ

నంద్యాల: వచ్చే నెల 3వ తేదీన సీజర్ అంశంపై సీఎస్, డీజీపీలతో ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వినియోగాన్ని విస్తృత స్థాయిలో మెరుగు పర్చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును సమీక్షించారు. స్థానిక కలెక్టర్ చాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. మీనా మాట్లాడుతూ సీజర్ అంశంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను అప్రమత్తం చేయాలని, జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘాను పటిష్టం చేయాలని చెప్పారు. సరిహద్దు చెక్ పోస్టు వద్ద కెమెరాతో స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌ను ఉంచాలని సూచించారు.

480 మందికి వైద్య పరీక్షలు

శిరివెళ్ల: మహదేవపురం గ్రామ సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. 480 మందికి నంద్యాల శాంతిరాం సూపర్ స్పెషాలిటీ వైద్యశాల డాక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, క్రాంతి కుమార్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి బీపీ, షుగర్, కంటి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

ప్రశాంతంగా ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

నంద్యాల(న్యూటౌన్): ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో భాగంగా శుక్రవారం గణితం, చరిత్ర పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీఈఓ సుధాకర్‌రెడ్డి, ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ లక్ష్మినారాయణ తెలిపారు. వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 18 పరీక్ష కేంద్రాల్లో 2,027 మందికి గాను 1,780 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఇందులో పదో తరగతి పరీక్షకు 1370 మందికి గాను 1202 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ పరీక్షకు 657 మందికి గాను 578 మంది హాజరయ్యారని వివరించారు. రాష్ట్ర పరిశీలకులు గంగాభవానీ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, 18 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని చెప్పారు.

విత్తన దుకాణాల తనిఖీ


దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

చాగలమర్రి: స్థానిక శ్రీలక్ష్మి వెంకటసాయి సీడ్స్, ఎస్‌వీ ఏజెన్సీస్ విత్తన విక్రయ దుకాణాలను వ్యవసాయ కమిషనరెట్ కార్యాలయానికి చెందిన ఏఓ వీఎస్ సురేశన్, మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, అమ్మకాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని దుకాణ యజమానులను హెచ్చరించారు.

భక్తులకు మెరుగైన వైద్యం


రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

ఆళ్లగడ్డ: అహోబిలం బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎగువ, దిగువ అహోబిలంలోని వివిధ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్వస్థతకు లోనై శిబిరానికి వచ్చే రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అహోబిలం పీహెచ్‌సీ వైద్యాధికారి నాగమస్తాన్ ఉన్నారు.

కమనీయం..లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం


తాళి చూపుతున్న వేద పండితుడు

నంద్యాల(వ్యవసాయం): అహోబిలం లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్థానిక గిరినాథ్ సెంటర్‌లో శుక్రవారం హిందూ అన్నదాన సత్రం ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీనరసింహ స్వామి వార్ల కల్యాణ మహోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టి పట్టువస్త్రాలతో అలంకరించారు. పండితుల వేదమంత్రోచ్చారణ, సకల దేవతలను ఆవాహన చేసి శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణం శాస్త్రయుక్తంగా జరిపించారు. అనంతరం మహామంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు.

ముందస్తు ప్రవేశాలు చేపట్టరాదు

నంద్యాల(న్యూటౌన్): ఇంటర్మీడియెట్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను కళాశాలల యాజమాన్యాలు ముందస్తు ప్రవేశాలను చేపట్టరాదని నంద్యాల జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారిణి సునీత శుక్రవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఈ మేరకు ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ముందస్తు ప్రవేశాలు చేపట్టిన కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 10వ తరగతి పరీక్షలు పూర్తి కాకుండానే ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు కొన్ని కళాశాలలు ప్రయత్నాలు ప్రారంభించడం బోర్డు దృష్టికి వచ్చిందన్నారు. నూతన విద్యా సంవత్సరానికి ప్రవేశ షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరమే అడ్మిషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఆదేశాలను దిక్కరించి ముందుగానే ప్రవేశాలు చేపడితే కళాశాలల గుర్తింపు రద్దుకు సిఫారసు చేస్తామని స్పష్టం చేశారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన 34, 21 వార్డులకు చెందిన టీడీపీ కార్యకర్తలు

నంద్యాల(అర్బన్): పట్టణంలోని 34వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ జాకీర్ హుసేన్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో 50 మంది యువకులు శుక్రవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. చేరారు. అలాగే 21వ వార్డుకు చెందిన పలు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి శిల్పా మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 28న పట్టణంలో నిర్వహించనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో శేఖర్, నరసింహులు, చింటు, రఫి, పక్షా, శివ, శ్రీనాథ్, వంశీ, చిన్న నాగన్న, పెద్దబాలస్వామి, బాలు, రాజు, రవి, కిశోర్, సుధాకర్, సుబ్బరాయుడు ఉన్నారు.

ప్రజల మనస్సులో జగనన్న


పచ్చర్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న గంగుల సారికారెడ్డి

శిరివెళ్ల: ప్రజా క్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనస్సులో స్థానం సంపాదించారని, మే నెలలో జరిగే ఎన్నికల్లో గెలిచి మళ్లీ సీఎం కానున్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి గంగుల సారికారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అటవీ ప్రాంతం పచ్చర్ల, మహదేవపురంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో ఆమె ఇంటింటికీ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రగతిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం, ఎంపీపీ నాయక్ వసీం, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు నరహరి, సర్పంచ్ పెద్ది రమణయ్య, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ సలాం, మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాప్‌రెడ్డి, మండల కోశాధికారి వంకదార సుబ్బసత్యనారాయణశెట్టి, జయమ్మ, సర్పంచులు మందాల శివారెడ్డి, జింకల నాగన్న, నాయకులు రమణ, వెంకటస్వామి, రాజేశంగౌడ్, శిరిగిరి శంకర్, గజ్జల మద్దిలేటి, ఈశ్వరయ్య, రమేష్, శివరాం, అబ్రహాం, నాగరాజు, రత్నమయ్య, బంగారయ్య పాల్గొన్నారు.

అభ్యర్థుల వ్యయాన్ని జాగ్రత్తగా లెక్కించండి


మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

నంద్యాల: ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే వ్యయాన్ని జాగ్రత్తగా లెక్కించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సహాయ వ్యయ లెక్కింపు అధికారులు, వీడియో సర్వే లైన్ టీమ్‌లు, వీడియో వ్యూవింగ్ టీమ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితి లెక్కింపుపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. డీఎస్పీ రవీంద్రనాథ్ రెడ్డితో కలిసి జేసీ మాట్లాడుతూ పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల సంఘం సూచించిన మేరకే ఖర్చు చేయాల్సి ఉంటుందని, వారు ఖర్చు చేసే వ్యయాన్ని లెక్క కట్టి ఏరోజుకారోజు నివేదిక ఇవ్వాలని సూచించారు. నంద్యాలలోని నంది లిక్కర్ ఫ్యాక్టరీలో మద్యం ఎంతవరకు డిస్ట్రిబ్యూషన్ అవుతుందో రోజువారీ అప్‌డేట్ తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ నిధులు పంపిణీని నిశితంగా పరిశీలించాలన్నారు. బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు, వాహనాలు, ఆహార పదార్థాల ఖర్చులతో సహా లెక్కించాలన్నారు. అందుకు సంబంధించి ఖచ్చితమైన అప్రూవల్ రేట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌ను లెక్కకట్టి అభ్యర్థుల ఖాతాలో నమోదు చేయాలన్నారు. పోటీ చేసే అభ్యర్థి మూడు రోజులు ముందుగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ అనుమతి తీసుకోవాలన్నారు. పాండురంగాపురం ఆలయ ఆవరణలో పార్టీకి సంబంధించిన పాటలు పెట్టినందున ఆలయ కమిటీకి ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. పట్టణంలో టీడీపీ అభ్యర్థులు కరపత్రాలు పంచుతున్నారని, ముందుగా అనుమతి తీసుకోనందున సంబంధిత వ్యక్తులపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేసి నోటీసులు జారీ చేయాలన్నారు.

వైఎస్సార్‌సీపీ నంద్యాల క్లస్టర్ కమిటీల నియామకం

నంద్యాల: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నంద్యాల మున్సిపల్ క్లస్టర్ కమిటీలను నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ప్రకటన విడుదల చేసింది.

క్లస్టర్ -1..


సుబ్రహ్మణ్యం

వైఎస్సార్‌సీపీ క్లస్టర్-1 అధ్యక్షుడిగా పడకండ్ల సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా కత్తిశంకర్, మునెనయ్య, జనరల్ సెక్రెటరీలుగా ఎస్.మనోహర్‌రెడ్డి, ఎం.కన్నయ్యశెట్టి, షేక్‌మహమ్మద్ హుసేన్, సెక్రటరీలుగా కె.గోపాల్‌రెడ్డి, షేక్ గోరెముర్తుజా, షేక్ మహబూబ్‌బాషా, షేక్‌లాలుబాషా, షేక్‌అన్వర్‌బాషా, ట్రెజరర్‌గా షేక్‌అమీర్‌బాషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చిలకల గురునాథ్, షేక్‌నూర్‌బాషా, షేక్‌రహిమాన్, డీఎస్ రసూల్, షేక్ మహమ్మద్‌రియాజ్, షేక్ నయబ్‌రసూల్, గొల్ల వెంకటేశ్వర్లు, షేక్‌నూర్‌బాషా, ఆర్.జయకుమార్, షేక్‌మహమ్మద్ ఫయాజ్, షేక్, ఫాతిమాబీ, బండి శాంతకుమారి, షేక్‌అన్వర్‌బాషా, కోవెలకుంట్ల దేవి, లక్ష్మీనరసింహను నియమించారు.

క్లస్టర్-2


జాకీర్‌హుసేన్

అధ్యక్షుడిగా జాకీర్‌హుసేన్, ఉపాధ్యక్షులుగా అనిల్ అమృతరాజ్, పీవీ శ్రీరాములు, జనరల్ సెక్రటరీలుగా జె.దిలీప్‌కుమార్, పఠాన్, అమీర్‌ఖాన్ (బాషా), వి.సురేష్‌పాల్, సెక్రటరీలుగా పి.వెంకటరమణ, ఎస్.ఖాజామస్తాన్, ఎస్.రామచంద్రుడు, షేక్ జమాల్‌వలి, కేపీ ప్రభుదాసు, ట్రెజరర్‌గా షేక్ అబ్దుల్‌కలాం ఆజాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా షేక్ ఖాజా మొహిద్దీన్, జగతి, చిన్న హుసేనయ్య, కె.జంబులయ్య, కోనేటి సుబ్బరాయుడు, బద్రిశెట్టి వీరసుబ్రహ్మణ్యం, చాకలిమద్దిలేటి, బండారు శ్రీనివాసులు, మేకల సుధాకర్, సయ్యద్ ఇక్బాల్ బాషా, రాగిపోగు శ్రీనివాసులు, ఎస్.ఖాదర్‌బాషా, ఎం.నరసింహులు, దొడ్డ సురేష్, మణిపాటి సాయికుమార్, బి.మోహన్‌రెడ్డిని నియమించారు.

క్లస్టర్-3


పున్నా శేషయ్య

అధ్యక్షుడిగా పున్నా శేషయ్య, ఉపాధ్యక్షులుగా హరి, పీవీ రామచంద్రుడు, జనరల్ సెక్రటరీలుగా డి.కాశీంసా, ఎస్.భాస్కరరెడ్డి, జి.లక్ష్మీనారాయణ, ట్రెజరర్‌గా పిల్లి శ్రీనివాసులు, సెక్రటరీలుగా షేక్‌సత్తార్, షేక్‌మహమ్మద్ రఫీ, పులి ప్రకాశరావు, ఎంఎస్‌టీ మనోజ్‌కుమార్, వై.నాగేశ్వరరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా టీఎం మేదర లక్ష్మిదేవి, టి.అహమ్మద్‌ఖాన్, ఎస్.సంజీవ, షేక్ ఆదిల్, డి.నరసింహరావు శెట్టి, షేక్‌దస్తగిరి, ఎస్.నాగరాజు, టి.మాలిక్ బాషా, సి.మోహన్, వి.నాగేంద్ర, షేక్‌అన్వర్ బాషా, పఠాన్ అయూబ్‌ఖాన్, ఎం.ఓబులేసు, షేక్ సమ్మద్, జె.కిరణ్ కుమార్‌ను నియమించారు.